
**కథానిక:**

# వింతమనిషి



మూలం:
**వనఫూల్**

అనువాదం:
**శ్రీ ఎస్. వసంతకుమార్**

కలకత్తా ప్యాసింజరులో మూడవక్లాసులో వేసవికాలంలో ప్రయాణంచేసే వ్యక్తి అవస్థ చెప్పడం కంటె ఊహించటమే చాలా మంచిది. "అయ్యా కొస్త అడ్డం తీస్తారూ, దొడ్లోకి వెళ్ళాలి" అని ఓ వ్యక్తి నన్ను దాటుకుంటూ వచ్చాడు. నేను ప్రక్కకి తొలగి అయనికి దారి ఇచ్చాను. నుంచోటానికి కూడా వీలులేదేరా భగవంతుడా అని "లా వొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె..." అంటూ మనసులో ప్రార్థించాను. బహుశా నా మొర వినపడింది కాబోలు "అక్కడేం నుంచుంటారు? ఇలా రండి" అని ఓ అపరిచితవ్యక్తి ఆహ్వానించాడు. బహుశా అప్పుడు భగవంతుడే ఆ అవతారంలో వచ్చిఉంటాడని ఊహించుకుని అక్కడికి చేరాను. ఆ వ్యక్తి నన్ను చూసి "మీరు వేరేవిధంగా భావించకపోతే ఆ పెట్టిమీద కూర్చోవచ్చు. అది మీలాంటివాళ్ళను పదిమందినైనా మోస్తుంది" అని అన్నాడు. "థాంక్స్" అంటూ కూలబడ్డాను ఆ పెటిమీద. "చగన్‌లాల్ నాకు మంచి పెట్టి ఇచ్చాడు. ఎందుకంటే అతని యజమాని నాచేతిలో ఉన్నాడు" అని ఆ వ్యక్తి నాతో తన పెట్టెనుగూర్చి చెప్పటం ప్రారంభించాడు.

"అలాగా అండి" అతను చెప్పినదాన్ని

నవ్వినట్లుగా. "నిజంగా! ఛగన్‌లాల్‌కి మంచి సరుకు కానిది నాకు ఇవ్వటానికి ధైర్యం లేదు. ఒక్క గట్టిదేకాదు ఎంత అందంగా ఉందో చూశారా?" అయితే దీని ధర ఎంత ఉంటుం దంటారు?" నావంక అదోమాదిరిగా చూస్తూ ప్రశ్నించాడు. ఏదైనా ఒక వస్తువుధర ఊహించి సరిగా చెప్పటం అనేది అంత తేలికైన పని కాదు. అయినా "ఇరవై రూపాయలు అనుకొంటాను. ఒకవేళ ఉంటే అంతకన్నా ఎక్కువ ఉండొచ్చు" అన్నాను అతను నవ్వుతూ మీరు సరిగ్గా చెప్పారు. అది అసలు ధర. కాని నేను ఇచ్చింది పన్నెండు అణాలు." అన్నాడు.

"పన్నెండణాలా!"

"అసలు ఛగన్‌లాల్ ముప్పావలా కూడా తీసుకోనన్నాడు. నే నతనికి రూపాయి ఇచ్చాను తీసుకోమని కాని అతను అర్థ రూపాయి తిరిగి ఇచ్చాడు. కాని అంత తక్కువ ధరకి తీసుకోవటం నాకు ఇష్టం లేదు. కాని ఛగన్ అంత కన్నా ఎక్కువ తీసుకుంటానికి ఒప్పుకోలేదు. చివరకి విసుగెత్తి ఒక పావలా తీసుకుని మిగతా పావలా ఇచ్చాను. ఇహ తిప్పరురా అన్నట్లుగా ఆ పావలా పుచ్చుకున్నాడు ఛగన్"

నాకు ఏమి మాట్లాడాలో అర్థం కాలేదు. కాని ఇంతలో ఆయనే "నేను అందరిలాంటివాడినే కాని నా స్నేహితులు, నాకు వాళ్ళతో గల పరిచయం నాకు చాలా గౌరవాన్ని తెచ్చిపెట్టాయి. "ఇవి చూడండి. వీటి ధర ఎంతో చెప్పండి" అని ఒక జత బూట్లు చూపించాడు.

"సుమారు పన్నెండు రూపాయలుండొచ్చు."

"మీరు నమ్మండి, నమ్మకపోండి, మిస్టర్ రాయ్, వీటికి నా వద్దనుంచి పావలా తీసుకున్నాడు. అయితే అతను పావలా తీసుకోటానికి ఒక కారణం ఉంది. వాళ్ళ అబ్బాయికి నేను గవర్నమెంటులో ఉద్యోగం ఇప్పించాను"

నా కిదంతా అగమ్యగోచరంగా ఉంది. ఈ ప్రపంచంనుండి దూరంగా ఉందామని నేను పత్రిక తీసి చదవటం ప్రారంభించాను కొద్ది నిమిషాలు నిశ్శబ్దంగానే గడిచినై.

"ఏం పుస్తకం సార్ అది"

"మాసపత్రికండీ. ఒక కథ చదువుతున్నాను."

"ఎవరు రాసింది?"

"పన్నాలాల్ చక్రవర్తి"

"అవును. ఆ అమ్మాయి బాగారాసుంది"

"అమ్మాయి! పన్నాలాల్‌చక్రవర్తి ఆడదా?"

"సన్నగా నాజూగ్గా ఉంటుంది ఆ అమ్మాయి"

నాకు నమ్మకం కలగకుండా ఉంది. పన్నాలాల్‌చక్రవర్తి కథలంటే నాకెంతో ఇష్టం అతను నా అభిమాన రచయిత. అయితే అటువంటి వ్యక్తి పురుషుడు కాదు స్త్రీ అంటే నమ్మటం ఎలా?

"ఆమె వయస్సు సుమారు 20 సం॥ ఉంటయ్. చాలా అందంగా ఉంటుంది. ఆ అమ్మాయి నాకు బాగా తెలుసు. వాళ్ళ నాన్న నాకు బాగా తెలుసు. నిజంగా నిర్మల చాలా తెలివిగలది"

"నిర్మల ఎవరు?"

"పన్నాలాల్‌చక్రవర్తి అసలు పేరు నిర్మల. ఆ పేరుతో కథలు రాస్తుంది."

నే నేమీ మాట్లాడకుండా వింటూ కూర్చున్నాను. ఆయన మళ్ళీ ప్రారంభించాడు.

"నిర్మల రచయిత్రే కాదు, చక్కగా గుర్రపుస్వారీ చేస్తుంది. సైకిలు త్రొక్కుతుంది. పాడుతుంది. చక్కటి నటి. ఈమధ్య ఏదో పోటీలలో ఉత్తమనటిగా బహుమతికూడా వచ్చింది. ఆమె ఈ దేశంలో పుట్టింది కాని అసలు మరే దేశంలోనైనా పుట్టిఉంటే ఈ పాటికి అంతర్జాతీయ ప్రఖ్యాతి పొందేది. అసలు ఈదేశంలో సరియైన టాలెంట్సు ఉన్నవాళ్ళని పైకి రానివ్వరు. వాళ్ళ నాన్న ఆమెకు వివాహం చెయ్యాలని పట్టుపట్టాడు. కాని నిర్మలకి వివాహంమీద అంత నమ్మకం లేదు. తన అభిప్రాయాలకి ఆదర్శాలకి తగిన వరుడు లభ్యమయేదాకా తను వివాహం చేసుకోనంది"

ఆయ నంత నమ్మకంగా ఆ అమ్మాయి చరిత్ర చెప్తుంటే నమ్మకపోటం ఎలా? నేను ఇంకా కొన్ని విషయాలు అడుగుదామనుకున్నా కాని అయన ఇంతలో కన్నుమూశాడు బహుశా ఏవో స్వప్నాలు కంటుంట్డాడు తియ్యగా.

రైలు నెమ్మదిగా పోతోంది చీకటిని చీల్చుకుంటూ, తర్వాత స్టేషనులో నాప్రక్క నున్న ఇద్దరు ప్రయాణీకులు దిగటంవలన నాకు చోటు దొరికింది. నిద్ర పోదామని ఎంతో ప్రయత్నించాను కాని "పన్నాలాల్ చక్రవర్తి- నిర్మల" విషయం మనసులో మెదులుతూ ఉండటంవల్ల నిద్ర రాలేదు అలాగే ఏవేవో అవ్యక్తపు ఆలోచనలతో కాలం గడిపాను. ఉదయం రైలు 'బండేల్' స్టేషనులో ఆగింది. మా బెంచీ పైన పడుకున్న ఓ పెద్దమనిషి దిగి మొఖం కడుక్కుని ఓ అరకప్పు 'టీ' సేవిస్తున్నాడు. నేను ఆయనని అనుకరించి టీ పుచ్చుకున్నాను. నా మిత్రుడు వాంటెడ్ కాలమ్స్ చూస్తున్నాడు పత్రికలో. ఇంతలో ప్లాటుఫారంమీద ఉన్న ఓ వ్యక్తి "హల్లో పన్నాలాల్ బాబూ, ఏం అదృష్టం ఇవాళ? నిన్నిక్కడ కలుసుకుంటానని అనుకోలేదు. ఎక్కడిదాకా ప్రయాణం" అని నా ఎదురుగుండా కూర్చుని టీ త్రాగుతున్న వ్యక్తిని విష్ చేశాడు.

"కొన్నగోర్ వెళుతున్నానోయ్" అన్నాడు ఆ వ్యక్తి.

"అయితే ఇక్కడ దిగాలి నువ్వు. ఇవాళ మా 'సమితి' వార్షికోత్సవం. సమావేశం అయిపోగానే నిన్ను నా కారులో అక్కడికి పంపిస్తాను." అని బలిమాలాడు క్రింద నున్న వ్యక్తి.

నేను కలకంటున్నానో లేక మేలుకొనే ఉన్నానో అర్థం కాక చెయ్యిగిల్లుకున్నాను. చురుక్ మంది. నేను నా మిత్రుడువంక చూశాను. అతను అదోమాదిరిగా ఉన్నాడు. పేపరు మడిచి "క్షమించాలి! పన్నాలాల్‌చక్రవర్తి అని కథలు రాసేది మీరేనా" అని ఆవ్యక్తిని ప్రశ్నించాను

"మీకు తెలియదూ. ఈయనే. ఆ ప్రఖ్యాత రచయిత" అని ప్లాటుఫారం మీద ఉన్న వ్యక్తి, ఆయన్ను చూపిస్తూ అన్నాడు.

"మీకు నా ధన్యవాదాలు. నేను మీ కథలలోని పాత్రల మనస్తత్వ నిరూపణ ఎంతో అద్భుతంగా ఉంటుంది. ఓ ప్రఖ్యాత కథకుణ్ణి చూడటం నిజంగా ఇవాళ నా అదృష్టం" అన్నాడు నా మిత్రుడు

పన్నాలాల్ బాబు ఆయన స్నేహితుడు ఇద్దరూ వెళ్ళిపోయారు.

నాకు చాలా ఆశ్చర్యంగా ఉంది ఈ సంఘటన. "క్షమించాలి. మీరు రాత్రి పన్నాలాల్ చక్రవర్తి అంటే 'నిర్మల' అనే అమ్మాయి అన్నారు. పైగా అమ్మాయి మీకు బాగా తెలుసు నన్నారు. ఇప్పుడు ఈయనతో...

"అంతేనా ఇంకేమన్నా చెప్పానా?" ఆయన ప్రశ్నించాడు.

"ఆ అమ్మాయినాన్న మీ స్నేహితుడు. వాళ్ళతో మీకు బాగా పరిచయముందన్నారు. పైగా మీ పెట్టి ముప్పావలాకి. బూట్లు పావలాకి కొన్నా నన్నారు"

"నిజంగా అలా అన్నానా?" అయితే

# రాజు - మంగలి

(40-వ పేజీ తరవాయి)

"మరి అయిదోరూపాయితో శత్రువుకు తిండిపెడతానన్నావే. అదేమిటి?" అని రాజుగారు ఆత్రంగా అడిగారు.

"ప్రభూ, నాకొక భార్య వుంది. అది నాకు శత్రువే అని నా అభిప్రాయం." అన్నాడు మంగలి.

"అప్రాచ్యుడా, భార్య శత్రువెట్లా అవుతుందిరా" అని రాజుగారు గద్దించి అడిగారు.

"అయ్యా, ప్రభువులైన తమరి విషయంలో ఈ అభిప్రాయం సరిగాకపోవచ్చు. కాని మాబోటి బీద వాళ్లకు భార్యలు శత్రువులే" అని మంగలి వినయంగా అన్నాడు.

ఈ సమాధానం విని రాజుగారు చాలా సంతోషించి మంగలి చాతుర్యానికి మెచ్చుకొని ఏబది రూపాయల బహుమతి ఇచ్చారు. అయితే ఒక షరతుపెట్టారు. ఆ షరతు ఏమంటే ఈ అర్థాన్ని మంగలి ఎవరితోనూ చెప్పకూడదు. ఒకవేళ చెప్పాడా, మరణదండన విధించబడుతుంది.

మంగలి సంతోషంతో ఇంటికిపోయి ఏబదిరూపాయలు భార్య ముందు పోశాడు. అంత డబ్బును చూచి భార్య ఆశ్చర్యంతో "ఏడాదిపాటు పాటుపడ్డా ఇంత డబ్బు రాదే! ఒక్కరోజులో ఎలా సంపాదించావు" అని అడిగింది.

"నీలాగా నాకు తెలివి లేదనుకున్నావా? తెలివి వుంటే డబ్బు దానంతటఅది మన కాళ్ళదగ్గరికే నడిచివస్తుంది" అని సగర్వంగా అంటూ ఆ బహుమతి దొరికిన వైనమును భార్యకు చెప్పివేశాడు మంగలి.

ఇలా వుండగా రాజుగారికి ఒక ఆలోచన తట్టింది. ఆమధ్య రాజ్య వ్యవహారాలు తామే స్వయంగా చూచుకోక అశ్రద్ధచేసి అంతా మంత్రికే అప్పగించారు. వెంటనే మంగలి చెప్పిన సమస్య జ్ఞాపకమొచ్చింది. ఆ సమస్యను తన మంత్రి నడిగి అతడి తెలివితేటలను పరీక్షించాలని రాజుగారు నిశ్చయించుకున్నారు. ఒకవేళ మంత్రి సరిగా జవాబుచెప్పలేకపొయ్యాడా అతడికి మరణశిక్ష వేయాలసిందేనని కూడా నిర్ణయించుకున్నారు.

మరునటిరోజు మంత్రిని పిలిపించి మంగలి వేసిన సమస్యను వల్లించి, జవాబుచెప్పడానికి ఏడురోజుల గడువిచ్చారు. అంతట మంత్రి "ఈపాటిదానికి ఏడురోజులు కావాలా ప్రభూ, రేపే మీకు దీని అర్థం చెబుతాను" అన్నాడు.

"అలా కాదు. నేను ఏడురోజులు గడువిస్తున్నాను. ఎనిమిదవ రోజు తొమ్మిదిగంటలలోపల సమాధానమివ్వకపోతే ఇంతకాలము నుంచీ నీవు నన్నుమాత్రమే గాక నా ప్రజలనుకూడా మోసపుచ్చావని నేను గ్రహించవలసివస్తుంది. అప్పుడు నీకు మరణదండనమే ప్రాప్తి" అని రాజుగారు హెచ్చరించారు.

మంత్రి ప్రతిదినము రాజుగారి మేడకు వెళ్ళివచ్చేవాడు. కాని అతనికి జవాబుతెలియనందున ఆ విషయాన్ని రాజుగారిముందు ఎత్తేవాడు కాడు. ఏడవరోజున రాజుగారే స్వయంగా మంత్రికి ఈ విషయాన్ని జ్ఞప్తిచేస్తూ తానన్నమాట జరిగి తీరుతుందని ఆఖరిసారిగా హెచ్చరికచేశారు.

ఏడవనాటి సాయంకాలపు వేళ ఆగ్రామస్త్రీలంతా దగ్గరి చెరువులో స్నానాలు చేస్తున్నారు. ఇంతలో మంత్రిగారింట్లో పెద్దకేకలు, పెడబొబ్బలు వినపడ్డవి. స్నానాలు చేస్తూన్న వారిలో మంత్రిభార్యకూడా వున్నది. మిగతా స్త్రీలందరూ ఆమె దగ్గరకు వచ్చి "ఏమమ్మా, మీ ఇంటిలో ఏం జరిగింది? ఎవరైనా చనిపొయ్యారా?" అని అడిగారు. "లేదమ్మా, రాజుగారికి మా ఆయనపై చాలా కోపం వచ్చింది. రేపు మరణదండన విధించుతారేమో!" అని కంటనీరుపెట్టింది.

ఈ మాటలను అక్కడే వున్న మంగలి భార్యకూడా విన్నది

---

ఆ వ్యక్తి వెళ్ళిపోయాడు. నేను ఇప్పుడు మరో వ్యక్తిని."

బహుశా ఇతని మెదడు సరిగా పనిచేయదేమో అని అనుమానం కల్గింది.

"మరోవ్యక్తి అంటే?"

"మీరు ఆశ్చర్యపడవలసిన విషయం ఏమీ లేదు ఇందులో. నాకు కొంచెం నల్లమందు అలవాటు ఉంది. అందువల్లనే రాత్రి అలా మాట్లాడిఉంటాను. అంతే" అన్నాడు ఆ మిత్రుడు నవ్వుతూ.

"అరె! భగవంతుడా! ఎంతపని చేశావురా" అని నాలో నేనే నవ్వుకున్నాను నా నల్లమందుభాయిని చూసి.

గనోక్వెల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మశి, రాజమండ్రి.